

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 31 మార్చి 2025 పేజీలు 8


## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో

# మరోసారి ఉద్రిక్తత

## వర్సిటీ భూముల వేలంపై విద్యార్థుల ఆందోళన





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్తత నెలకొంది. భారీగా పోలీసులు మోహరించారు. సేవ్ యూనివర్సిటీ ల్యాండ్స్ పేరిట హెచ్ సి యు (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ)లో విద్యార్థులు ఆందోళనకు దిగారు. విద్యార్థుల ఆందోళనతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదువులోకి తీసుకుని మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టడాన్ని విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనిపై నిరసనకు దిగారు. పోలీసుల తీరుపై విద్యార్థులు మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలువుతున్న తమపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని విద్యార్థులు ఆరోపించారు.విద్యార్థుల ఆందోళనలతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈస్ట్ క్యాంపస్ ముందు బారికేడ్లు పెట్టారు. అటు ప్రభుత్వం వేలానికి పెట్టిన భూముల్లో జేసీబీలతో చదును చేస్తున్నారు. చదును చేస్తున్న వైపు వెళ్లకుండా విద్యార్థులను పోలీసులు అడ్డుకుంటున్నారు. హెచ్ సి యు మెయిన్ గేట్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేస్తున్నారు.అరెస్ట్ చేసిన స్టూడెంట్స్ ను పోలీసులు బేషరతుగా విడిచి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద భారీ పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ మెయిన్ గేట్ దగ్గర పరిస్థితులను మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ స్వయంగా సమీక్షిస్తున్నారు.

**వివాదానికి కారణమేంటి......** హెచ్సీయూలో వర్సిటీ భూములను ఏదో ఒక సాకుతో ప్రభుత్వం వెనక్కి లాక్కుంటోందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. వర్సిటీ ఏర్పడ్డాక దాదాపు 50 ఏళ్లలో 500 ఎకరాల భూమిని లాక్కున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. 2300 ఎకరాల్లో హెచ్సీయూను ఏర్పాటు చేయగా.. ఇప్పుడు యూజీసీ లెక్కల ప్రకారం 1800 ఎకరాలు మాత్రమే ఉందని మిగతా 2లో

## శ్రీ ఆంజనేయస్వామి

## విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

### చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి రామాలయంలో గరుత్మంతుడు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాలకు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భూమి పూజ చేశారు. ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు కోసం దాతలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు ఒక లక్ష రూపాయలు చెక్కును రాజేష్ కుమార్ రెడ్డి విరాళంగా అందించారు. అదేవిధంగా కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మిగతా 2లో

## శిల్పారామంలో ఉగాది ఉత్సవం

**జ్యోతిషులు, ఆచార్య సాగి కమలాకర శర్మ పంచాంగ శ్రవణం...**

**అలరించిన నృత్య ప్రదర్శనలు**



కొండాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సంపాదకులు, జ్యోతిష్కులు, ఆచార్య సాగి కమలాకర శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ మేరకు ఉగాది పండుగ విశిష్టత, కాలానుగుణంగా మారె ఋతువులు వాటి ప్రభావాలు, ద్వాదశ రాశులు ఆదాయ వ్యయాలు, సంవత్సర ఫలితాలు, పరిహారాలు,వివరించారు. అనంతరం శిల్పారామం మిగతా 2లో



# ఉగాది వేడుకల్లో సిఎం ఏ.రేవంత్‌రెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉగాది పండుగను పురస్కరించుకుని శ్రీవిశ్వా వసు నామ సంవత్సరం ఉగాది పండుగ వేడుకలు ఆదివారం రవీంధ్ర భారతిలో తెలంగాణ భాషా భాషా సాంస్కృతిక శాఖ,రాష్ట్ర దేవాదాయ ,ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో ఉగాది పండుగ పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు ,కొండా సురేఖ,రాజ్యసభ ఏం.పి. ఎం. అనిల్‌కు మార్ యాదవ్, ఏమ్మెల్యేలు ఏ.లక్ష్మణ్, శంకరం య్య,మల్‌రెడ్డి రంగారెడ్డి, ఏమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికు మారితో పాటు తెలంగాణ భాషా భాషా సాంస్కృతిక శాఖ,రాష్ట్ర దేవాదాయ ,ధర్మాదాయ శాఖ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మిస్.. మిసెస్ల...అందాలు ..హుందాలు !

## కనువిందు చేసిన మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ తెలుగు రాష్ట్రాల గ్రాండ్ ఫినాలే






హైదరాబాద్, మార్చి 2025: మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ బ్యూటిఫుల్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ ఫినాలే ఆద్యంతం ఆకట్టుకుంది. నగరంలోని టి హబ్ లో జరిగిన ఈ ఫినాలే ను టాలీవుడ్ నటులు వితికా షెరు, నిర్వాహకులు కిరణ్మయి అలివేలు తో కలిసి జ్యోతి చేసి ప్రారంభించారు. యువతులతో పాటు వివాహిత మహిళలు వయ్యారాల నడకలతో కనువిందు చేశారు. వీరిలో వైద్యులు, ఐటీ ఉద్యోగులు, ఫ్యాషన్ డిజైనర్లు, ఔత్సాహిక మోడళ్ళు, గృహిణులతో పాటు విభిన్న రంగాలకు చెందిన 50 మంది ఫైనలిస్టు పోటీ పడ్డారు. కతక్ నృత్యకారిణి సంధ్య, హ్యాండ్ లూమ్ క్యూరేటర్ శ్రీదేవి విజయ దాస్, మిస్ గెలాక్సీ ఇండియా జహ్నవి తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. వారి నడక, నడత, శక్తియుక్తులను విశ్లేషణ ఆధారంగా విజేతలను ప్రకటించారు. మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ వ్యవస్థాపకురాలు కిరణ్మయి అలివేలు మీడియాతో మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఆరోగ్యం , పోషకాహారంపై, అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు సాధికారత కల్పించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. మహిళలు తమ అందం మాత్రమే కాక మేధస్సు, శక్తి యుక్తులను గుర్తించి విజయాలు అధిరోహించేలా చెయ్యడం తమ లక్ష్యం గా పేర్కొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో

# మరోసారి ఉద్రిక్తత

**మొదటి పేజీ తరువాయి**

:ఆరోపణలు చేస్తున్నారు. మళ్లీ ఇప్పుడు టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలను వేలం వేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో విద్యార్థి సంఘాలు, వర్కర్లు, టీచింగ్, నాన్టీచింగ్ సిబ్బంది ఆందోళనకు దిగారు. అయితే ఈ స్థలం హెచ్సీయూది కాదని.. కోర్టు ఇచ్చిన తీర్పు మేరకే 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి అప్పగించినట్లు ప్రభుత్వం చెప్పింది. ఇది పూర్తయితే హెచ్సీయూలో ఇక మిగిలేది 1400 ఎకరాలు మాత్రమే. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని.. హెచ్సీయూ భూములు వర్సిటీకే చెందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. హెచ్సీయూ చుట్టూ ఐటీ కారిడర్ ఉండటం వల్ల ఈ భూములను విక్రయిస్తే భారీగా ఆదాయం వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. 400 ఎకరాలను విక్రయిస్తే దీని మార్కెట్ విలువ ప్రకారం రూ.10 వేల కోట్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**మొదటి పేజీ తరువాయి** :సంతోష్ పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, ఫతనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఆలయ చైర్మన్ తులసీరావ్, కూకట్ పల్లి శివాలయం మాజీ చైర్మన్ నాయినేని సూర్యారావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ..

# శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు వద్ద శ్రీ సత్యసాయి సేవా సమితి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్గా డిబోయిన రామస్వామి యాదవ్ ,డా. బీసీ రామన్నలు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి మానవ సేవే మాధవ సేవగా భావించి, వేసవి కాలంలో పాదచారుల. వాహనదారుల దాహార్తి తీర్చడానికి చాలా చలివేంద్రములు ఏర్పాటు చేస్తున్నారని, ఈ చలివేంద్రాలు బాటసారులకు బాగా దోహదపడుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాహుల్ , డి వి కృష్ణారావు,పీవీ సుబ్బారావు ,ప్రదీప్, వినయ్ , శశికిరణ్ ,రామ్మోహన్ రావు ,ఉషారాణి , నీలిమ, కృష్ణకుమార్, వెంకట్రావు, బాసుల్కర్, దామోదర్ రెడ్డి సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఉగాది ఉత్సవం

**మొదటి పేజీ తరువాయి :**

ప్రత్యేక అధికారి జి. కిషన్ రావు, సాగి కమలాకర శర్మను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సాయంత్రం హంపీ థియేటర్ లో అపర్ణ ధూళిపాళ్ల శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. వినాయక స్తుతి, నీలమేఘ శరీర, మరియు బృందావన సారంగీ తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ఆరుషి, శ్రీనిక, యామిని, సురభి, అనన్య, నిత్యశ్రీ, శ్రీకృతి కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

## మద్యం తాగి వాహనం నడుపుతున్న 222 మందిని సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్లో మద్యం తాగి వాహనం నడుపుతున్న 222 మందిని పట్టుకున్నారు. శనివారం రాత్రి వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 222 మందిని పట్టుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ విభాగం తనిఖీలు చేపట్టింది. 163 ద్విచక్ర వాహనాలు, 09 త్రిచక్ర వాహనాలు, 48 నాలుగు చక్రాల వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.మొత్తం 13 మంది వ్యక్తుల రక్తంలో ఆల్కహాల్ గాఢత 200 /100 నుండి 500, వరకు ఉందని,05 మంది 500 /100 కంటే ఎక్కువ పట్టుబడిన వారందరినీ కోర్టు ముందు హాజరుపరుస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.







# ఘనంగా ఉగాది వేడుకలు



నల్లకుంట, మేజర్ న్యూస్: తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని ఆదివారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లకుంట లోని శంకరమఠం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం ఆధ్యాత్మికవేత్త శ్రీ మార్తి వేంకట్రామ శాస్త్రి పంచాంగ శ్రవణము చేశారు. డి.డి కాలనీ లోని శ్రీ అహోబిలం మఠం లో ఆధ్యాత్మికవేత్త శ్రీనివాస శర్మ పంచాంగ శ్రవణము చేశారు. శివం రోడ్,బాగ్ అంబరపేటలోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ప్రాంగణంలో కార్యదర్శి, ఆధ్యాత్మికవేత్త పి.వి.సాయి పంచాంగ శ్రవణం చేశారు.

# ఉగాది సందర్భంగా పచ్చడి, టవల్స్ పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ఆర్టీసీ డిపోలోని ఆలయంలో ఉద్యోగులు, సిబ్బంది పూజలు చేశారు. అనంతరం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఉగాది పచ్చడి, డ్రైవర్స్ కి ఎండ వేడి నుండి తట్టుకోవడానికి టవల్స్ పంపిణీ చేశారు.

# "ఉగాది పచ్చడి" వితరణ




ఉగాది పర్వదినం సందర్భంగా రహమత్నగర్ చౌరస్తాలో ఓ సామాజిక సేవా సంస్థ వారు ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన "ఉగాది పచ్చడి " వితరణ కార్యక్రమంలో పాల్గొన్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ దంపతులు **వెంగళరావునగర్, మేజర్న్యూస్:**

## రంజాన్, ఉగాది పండుగ శుభాకాంక్షలు:షేక్ జాన్బీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హిందూ, ముస్లిం సోదర, సోదరీమణులకు హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ మల్కాజిగిరి సర్కిల్ కమిటీ అధ్యక్షురాలు, దళిత బహుజన మహిళ సేవా సంఘం జనరల్ సెక్రటరీ షేక్ జాన్ బీ ఉగాది, రంజాన్ పండుగల శుభాకాం క్షలు తెలిపారు. ఉగాది, రంజాన్ పురస్కరిం చుకుని ఆదివారం మౌలాలిలో ఆమె మాట్లా డుతూ.. తెలుగు వారికి కొత్త సంవత్సరం 'ఉగాది' పెద్ద పండుగ అని, అలాగే తమకు 'రంజాన్' మరో పెద్ద పండుగ అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ పర్వదినం ఒక ముగింపు వేడుక అన్నారు. పవిత్ర రంజాన్ మత సామరస్యకు ప్రతీక అని, ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కులమతాలకతీతంగా పండుగలన్నీ పరస్పరం సోదర భావంతో కలిసి మెలిసి జరుపుకునే సంస్కృతి మన భాగ్యనగర ప్రజలదన్నారు. గత కొద్ది సంవ త్సరాలుగా వరుసగా ఉగాది, రంజాన్ పండు గలు ఒక్క రోజు వ్యవధిలోనే వస్తున్నాయని కలిసి మెలిసి పండుగలను జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు.

# పెండింగ్ బిల్లుల సాధనకై మాజీ సర్పంచ్‌ల పోస్టుకార్డు ఉద్యమం

**★స్థానిక నేతలతో కలిసి ఉద్యమాన్ని ప్రారంభించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.రెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్: తెలంగాణ వ్యాప్తంగా గత ఐదేండ్లలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన సర్పంచ్‌లు తమకు రావాల్సిన బకాయి బిల్లుల కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలు సాగించాల్సిన దుర్భరస్థితి నెలకొన్నట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో సర్పంచులు చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. మాజీ సర్పంచ్‌లకు ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ బిల్లుల సాధనకు రాష్ట్ర స్థాయిలో పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులతో కలిసి ఆయన ముఖ్యమంత్రికి పెండింగ్ బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయంగా తమకు రావాల్సిన బిల్లుల కొరకు అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, తమ గోడును పట్టించుకోవడం లేదని ద్వెజమెత్తారు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అప్పటి సర్పంచ్‌లు, ప్రస్తుత మాజీ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని శాంతియుతంగా పోస్టుకార్డు ఉద్యమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను ప్రభుత్వం పోలీసు వారిచే అణిచివేయడం తగదన్నారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్య వైఖరి వీడి మాజీ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయాలని లక్ష్మీనర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచన సాయిలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు తులసిరామ్ నాయక్, నక్కపోతు యాదయ్య, భాగ్యమ్మ జంగయ్య, లోక్యా నాయక్, హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటిసిలు మంజులా చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచులు రామకృష్ణ, వినోద్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు జోగు వీరయ్య, మంగలపల్లి నర్సింహ్మా, గోపాల్ గౌడ్, గురిగళ్ల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న జర్నలిస్టుల క్రికెట్ పోటీలు

## క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి : ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర (మేజర్ న్యూస్) విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే జర్నలిస్టులు సరదాగా ఆటగాళ్ల అవతారమెత్తాడం
అభినందించదగ్గ విషయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 న శివరాంపల్లిలోని విజయ ఆనంద్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన లోగోను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జర్నలిస్టులుప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లులాంటివారన్నారు. వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాయామం లేక చాలామంది పనుల్లో బిజీ అవుతున్నారని,
శారీరక శ్రమ కోసం తప్పనిసరిగా ఆటలు ఆడాలని చెప్పారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. నిత్యం జర్నలిస్టులు తమ ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై ఉన్న వారికి ఈ క్రీడా పోటీలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు. క్రికెట్ పోటీలో పాల్గొనే జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ




తరహా క్రికెట్ పోటీల వల్ల జర్నలిస్టులు అందరూ ఒకే వేదికపై కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని, ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు అంజయ్య గుప్తా అప్పారెడ్డిగూడెం భీమయ్య మేకల దామోదర్ రెడ్డి ఎ.పి.చారి బాలసుబ్రహ్మణ్యం మెక్కొండ ప్రేమ్ రాజ్ వర్కాల చందు బుడిగెళ్ళ బాబురావు కొరని మహేష్ శివ చరణ్ గద్దె యాదగిరి శ్రీకాంత్ అనిల్ సందీప్ కపూర్ ప్రశాంత్ రెడ్డి పవన్ భారతి గౌస్ గోంగూర శ్రీనివాస్ పెండెం రవీందర్ వినోద్ కోట సాయి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రైతు సేవ సహకార సంఘంలో డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ఆధ్వర్యంలో 52వ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రైతు సేవ సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని అన్నారు. వ్యవసాయరంగంలో రైతులకు అవసరమయ్యే యంత్రాలను సహకార సంఘాలు రైతులకు సబ్సిడీలో అందజేస్తుందని అన్నారు. సహకార సంఘంలో రుణాలు, గోల్డ్ లోన్ తీసుకున్నవారు సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, చాపల యాదగిరి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, భార్గవి, సత్యనారాయణ రెడ్డి, నర్సింగ్ రావు, సంఘం సెక్రటరీ వై. రాందాస్, కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, నాయకులు కోశికె ఐలయ్య, కందాల బలదేవరెడ్డి, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, ఎలిమినేటి నరసింహారెడ్డి, రైతులు, సహకార బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ప్రతినిధులకు ఉగాది శుభాకాంక్షలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉగాది పండుగను పురస్కరించు కొని ప్రజాప్రతినిధులు పండుగ శుభాకాంక్షలు తెలువుతున్నారు. ఆదివారం రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ని, మల్కాజిగిరి కంటెస్టెంట్ ఎంపీ సభ్యురాలు సునీత మహేందర్ రెడ్డిని గడ్డి అన్నారం ఏఎంసి డైరెక్టర్ పన్యాల జయపాల్ రెడ్డి కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఉగాది పర్వదినాన పురస్కరించుకుని కేపిహెచ్బి డివిజన్ 3 వ ఫేస్ లోని బ్రహ్మంగారి దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కార్యక్రమంలో నాయకులు పాతూరు గోపి, రాజేష్ రాయి తదితరులు పాల్గొన్నారు..



ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ వాసవి యువజన సేవా సంఘు ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా యూసుఫ్ గూడ బీజేపీ నాయకులు డి. లక్ష్మణ్ రెడ్డి ని సన్మానించి, పంచాంగం అందజేసిన సంఘం ప్రతినిధులు వుట్టా రామకృాఎష్ణ, సూర్యారావు, ఎస్.శ్రీనివాస్ రావు, పి.శ్రీనివాస్ రావు, చందు, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఉన్న భూములను టీజీఐఐసీకి అప్పగింత

## కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఫార్మాసిటీకోసం రైతుల నుండి సేకరించిన 14 వేల ఎకరాలలో భూములలో పారదర్శకంగా ఉన్న భూములను తెలంగాణ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనా సంస్థకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ...ఫార్మాసిటీ కోసం రైతుల నుండి సేకరించిన భూములు రైతులకు పూర్తి స్థాయి పరిహారం చెల్లించిన భూములను టీజీఐఐసీకి అప్పగించడంతో పాటు, ఆయా భూములలో కంచె(పెన్సింగ్)ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీని ప్రభుత్వం పరిశ్రమలు స్థాపించడానికి వచ్చే పారిశ్రామిక వేత్తలకు భూములు కేటాయించడం సులభతరం అవుతుందని, పరిశ్రమల స్థాపన ప్రక్రియ వేగవంతం కానుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, ఏసీపీలు, తాహసీల్దార్‌లు, నయాబ్ తహసీల్దార్‌లు, ఆర్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

# రూ. 9లక్షల 8500లు పలికిన కడ్తాల్ తై బజార్ వేలం

**★వేలంలో తై బజార్‌ను దక్కించుకున్న గురిగల్ల రాంచంద్రయ్యను సత్కరించిన అధికారులు**

కడ్తాల్, మేజర్‌న్యూస్ : కడ్తాల్ గ్రామపంచాయతి కార్యాలయంలో శుక్రవారం తైబజార్ వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
31 మార్చి 2025

## బీజేపీ నాయకులు, కార్యకర్తలు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి : రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : తెలుగు నూతన సంవత్సరం, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి అండర్ బ్రిడ్జి ఆటో స్టాండ్ ,లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్ ఫార్మ్ నెంబర్ 6 ల వద్ద బిజెపి నాయకుల ఎల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని,ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని ,బాటసారులు,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు వీలైన వాళ్లు పాదచారుల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని దీని వల్ల కొంతమందికైన దాహం తీరుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కిషోర్ ముదిరాజ్,బీజేపీ సీనియర్ నాయకులు సోమయ్య, రమేష్ ,శ్రీను,నరసింహ ,రాజేష్, నర్సింగ్ యాదవ్, నీలకంఠా రెడ్డి, సంజీవ్ రెడ్డి , కోటి ,మాధవి,సంతోష్ రెడ్డి, గోవింద్, కళ్యాణ్, అఖిల్ , మహేష్, సంతోష్ ,రంజిత్, శ్రీనివాస్,వెంకట్,వికాస్ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో ఇన్-కార్ ఉత్పత్తుల తయారీకి పయనీర్ సన్నాహాలు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రఖ్యాత ఆడియో, ఇన్ఫోటైన్మెంట్ ఉత్పత్తుల తయారీ సంస్థ పయనీర్ కార్పొరేషన్ భారతదేశంలో ఇన్-కార్ ఉత్పత్తుల తయారీని ప్రారంభించనుంది. 2026 నాటికి ఈ ఉత్పత్తి యూనిట్ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. భారతదేశంలో 2023లో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన పయనీర్, ఈ వ్యూహాత్మక నిర్ణయంతో దేశీయ ఆటోమోటివ్ పరిశ్రమకు మరింత దగ్గరవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక వాహన తయారీదారులకు మెరుగైన సేవలందించేందుకు ఈ ఉత్పత్తి కేంద్రం ఉపయో గపడుతుందని కంపెనీ తెలిపింది.పయనీర్ కార్పొరేషన్ ప్రెసిడెంట్, సీఈఓ షిరో యహరా మాట్లాడుతూ, భారత ఆటోమోటివ్ పరిశ్రమలో వేగంగా విస్తరిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి మా సంస్థ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక ఉత్పత్తితో వేగవంతమైన డెలివరీ, వినియోగదారులకు మెరుగైన సేవలందించగలుగుతాం అని తెలిపారు. పయనీర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అనికేత్ కులకర్ణి మాట్లాడుతూ, భారత ఆటోమోటివ్ పరిశ్రమతో




సన్నిహిత భాగస్వామ్యాన్ని కొనసాగించడానికి ఈ స్థానిక ఉత్పత్తి కేంద్రం దోహదపడుతుంది. వినియోగదారుల అవసరాలను తీర్చేలా మరిన్ని ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకు రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని చెప్పారు.భారత ప్రభుత్వ మేకిన్ ఇండియా కార్యక్రమానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. స్థానికంగా ఉత్పత్తి నిర్వహించడం ద్వారా భారత మార్కెట్లో పయనీర్ మరింత పురోగమించేందుకు అవకాశం ఏర్పడనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఆదిత్య నగర్ ఈద్గా వద్ద రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన జగదీశ్వర్ గౌడ్



హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : రంజన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఆదిత్య నగర్ ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించే ప్రార్థనలకు చేపట్టిన అన్ని ఏర్పాట్లను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. మసీదుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, చెత్త, తదితర వ్యర్థాలను ప్రతిరోజు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సంబందించిన అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. మసీదులకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలని, అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు శివ గౌడ్, సాజిద్, డివిజన్ అధ్యక్షుడు నగేష్ నాయక్, బస్తి నాయకులు మునాఫ్ ఖాన్, రహీం, ముక్తార్, అఖిల్, హనీఫ్, ఇస్మాయిల్, లతీఫ్, సాహెల్, ఇమ్రాన్, హామీద, రీజ్వన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గోపన్ పల్లి గ్రామం లోనీ శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆనంద మయంగా ఉండాలని, అద్భుతమైన విజయాలు అందుకోవాలని మం స్ఫూర్తిగా కోరుకుంటూ, తెలుగు నూతన సంవత్సర శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మద్దతు,దే వుడి ఆశీస్సులతో ప్రజా సేవలో ముందుకెళ్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ముస్లిం సోదర సోదరీమణులకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు జరిగిన రంజాన్ ఉపవాస దీక్షలు, పేదలకు సంతర్పన కార్యాలు, తెలంగాణ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, సర్వమతాల సమాహారంగా, గంగా జమునా తెహజీబ్కు ఆలవాలంగా నెలకొల్పింది అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా, సుఖసంతోషాలతో జీవించేలా దీవించాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## మధురానగర్‌లో ఘనంగా ఉగాది వేడుకలు చలివేంద్రం ఏర్పాటు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సంక్షేమ సమితి కార్యాలయ భవనం డి-110 వద్ద ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. దాతలు సీ.జీ.కే.మూర్తి దంపతులు, కే.సత్యసాయి కుమార్, బండారి పెంటయ్య, సీ.ఎస్.చక్రవర్తి దంపతుల సహకారంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సంక్షేమ సమితి సామాజిక భవనంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణమును సీహెచ్.వి.అనంత్ ద్వారా గావింపబడింది. కార్యక్రమంలో భాగంగా పంచాంగ కర్త సీహెచ్.వీ.అనంత్‌ను సంక్షేమ సమితి కార్యవర్గం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంక్షేమ సమితి వారు కాలనీ వాసులందరికీ ఆత్మీయ పలకరింపులతో, షడ్రుచుల మేళవింపుతో "ఉగాది పచ్చడి" వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులతోపాటు కార్యవర్గ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## జగదీశ్వర్ గౌడ్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మిర్యాల ప్రీతమ్



చందానగర్,మేజర్ న్యూస్ : శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా చందానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిర్యాల ప్రీతమ్ ఆదివారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జ్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు జగదీశ్వర్ గౌడ్ ను నల్లగండ్లలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌కు ఉగాది శుభాకాంక్షలు



మియాపూర్,మేజర్ న్యూస్ : విశ్వావసు నామ నూతన సంవత్సర (తెలుగు) ఉగాది పర్వదినం సందర్భంగా మియపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని ఆదివారం ఆయన నివాసంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీల గార్డెన్ కాలనీ వాసులు, ఫణి కుమార్, చేతన్, రాఘవరెడ్డి, వంశి, ప్రసాద్, మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యకుడు నరేష్ నాయక్, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాకు హెవీ నగలంటే ఇష్టం

## పంజగుట్టలో పీఎంజే జ్యువెలర్స్‌ను ప్రారంభించిన సితార ఘట్టమనేని



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నా పేరుపై నగల కలెక్షన్ ఉన్నాయంటే చాలా ఆనందంగా ఉందని, అది నాకు ఫేవరేట్ కలెక్షన్ అని సూపర్స్టార్ మహేష్బాబు తనయ సితార ఘట్టమనేని అన్నారు. ఆదివారం పంజగుట్టలో 40వ స్టోర్ను సితార తన తల్లి నమ్రతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడున్న విభిన్న రకాల కలెక్షన్లను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనకు హెవీగా ఉండే జ్యువెలరీతో పాటు సందర్భాన్ని బట్టి లైట్ జ్యువెలరీని కూడా ఇష్టపడుతుంటానని చెప్పారు. తన తండ్రి మహేష్బాబు యాడ్లో నటించడం చాలా ఆనందంగా ఉందని తాను బాగా ఎంజాయ్ చేశానని తామిద్దరం ఇంట్లో ఎలా ఉంటామో ఆ యాడ్లో కూడా అలాగే చేశామని చెప్పుకొచ్చారు. నమ్రత మాట్లాడుతూ తాను సితార ఎప్పటికప్పుడు గిఫ్ట్ ఇచ్చిపుచ్చుకుంటామని ఏది నచ్చినా అది కొనేస్తుంటామని అన్నారు. సితార్ ఎక్కువగా సైలెన్స్గా ఉండటానికి ఇష్టపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పీఎంజే యాజమాన్యం మాట్లాడుతూ తాము 1964 నుంచి ఈ వ్యాపారంలో ఉన్నామని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం వల్ల దినదినాభివృద్ధి చెందుతున్నామని అన్నారు. సరికొత్త డిజైన్లతో పాటు ఎక్స్క్లూజివ్ డిజైన్లు ఈ స్టోర్లో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల ప్రతిభకు వేదిక తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం






ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : సాధారణంగా ఉపాధ్యాయులు విద్యార్థుల పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేస్తారు. అయితే, దిల్సుఖ్నగర్ నారాయణ విద్యాసంస్థలు కొత్త విధానాన్ని అమలు చేసి, విద్యార్థులే తమ తల్లిదండ్రులకు తమ అభ్యాస ప్రయాణాన్ని వివరించేలా ప్రోత్సహించాయి. ఈ కార్యక్రమం ముఖ్యంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు, విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నర్సరీ నుండి పి పి 2 స్థాయిల వరకు విద్యార్థులు తమ తరగతి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను పాఠశాలలో పర్యటింపజేసి, స్వయంగా తయారు చేసిన బోధన సాధనాల ద్వారా నేర్చుకున్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమా మేడం ఆన్లైన్ ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అదే విధంగా, నారాయణ విద్యాసంస్థల ప్రతినిధులు గోపాల్ రెడ్డి, ఏ. జి. ఎం. హేమంబర్, ఆర్. ఐ. రవి ప్రసాద్, కోఆర్డినేటర్లు గాయత్రి, శిరీష, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ హసీన్ మరియు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు హాజరయ్యారు. చిన్నారి విద్యార్థులు తమ అభ్యాసాన్ని ప్రదర్శించగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహదపడతాయి : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఉషాముళ్ళపూడి కమాన్ వద్ద క్షత్రియ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉగాది పర్వదినం రోజున చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చలివేంద్రం ను ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని, ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను క్షత్రియ యూత్ అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా గాంధీ అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశాల్, క్షత్రియ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం ఎర్రబెల్లి సతీష్ రావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్,చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడతాయని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. ఉష ముళ్లపూడి కమాన్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద క్షత్రియ యూత్ ఫెడరేషన్ (కేవైఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవంలో సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ క్షత్రియ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. వెసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని.. అన్ని దానాల కన్నా నీటి దానం గొప్పదని అన్నారు. క్షత్రియులు సేవ చేయడంలో ముందుంటారన్నారు.




## వరుసగా ఉగాది, రంజాన్ పండుగల సంబురాలు

### మౌలాలి ప్రజలకు శుభాకాంక్షలు : గద్వాల వంశీ ముదిరాజ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ సీనియర్ నేత గద్వాల వంశీ ముదిరాజ్ ముస్లింలకు రంజాన్ పర్వ దిన శుభాకాంక్షలను తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..ఖురాన్ అవతరించి న ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస ధీక్షలు చేసి అల్లా స్మరణలో గడిపారన్నారు. చంద్ర వంక దర్శనంతో సోమవారం రంజాన్ పండుగను జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. వరుసగా ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ ఇలా రెండు పండుగుల సంబురాలను జరుపుకోవడం పట్ల హిందూ, ముస్లిం సోదరులు ఎనలేని సంతోషం వ్యక్తం చేస్తు న్నారని తెలిపారు. తెలుగు వారికి ఉగాది ఎలాగో.., ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటి అన్నారు. కులమతాలకతీతం గా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసి మెలిసి జరువుకునే సంస్కృతి మన తెలంగాణలో ముఖ్యంగా భాగ్య నగరంలో అధికంగా ఉందన్నారు. మతసామర స్యతకు ప్రతీకైన గ్రేటర్ 24 గంటల వ్యవధిలో నే వరుసగా ఉగాది, ఆ తర్వాత రంజాన్ పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని వంశీ ముదిరాజ్ మరో మారు ఉగాది, రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీవాసవి యువజన సేవా సంఘం ఉగాది పచ్చడి పంపిణీ





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీవాసవి యువజన సేవా సంఘం ఆధ్వర్యం లో శ్రీకృష్ణ నగర్ బి బ్లాక్ లో ఉగాది పచ్చడి పంపిణీ నిర్వహించబడింది. గత 15 ఏళ్ల గా నిర్వహిస్తున్న కార్యక్రమం లో ఉగాది పచ్చడి 1500-2000 మంది వరకు తీసుకున్నారు. సుదూర ప్రకంతాలనుంచి సైతం పచ్చడికి ప్రతి ఏటా వలే ఈ ఏడాది వచ్చారు. కార్యక్రమం లో సంఘం ప్రతినిధులు వుట్టా రామకృష్ణ, రమేష్, ఏ.సూర్యా రావు ,ఎస్.శ్రీనివాస్ రావు, రాఘువేంద్ర స్టోర్ గోపాల్, సాయి,, తొడక్షన్ యూనియన్ సెక్రటరీ ఆవుదూడ ప్రసాద్, పి. శ్రీనివాస్ రావు, ఎస్. రాజారావు, పి.ప్రసాద్ బాబు, బి.వెంకట్ రావు, చందు, రంజిత్, చిన్ని, శేషు, మహేష్, నవీన్, సుధీర్, సర్వరావు, గుప్తాజీ తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబా సన్నిధిలో ఉగాది పర్వదినం సందర్భంగా వెంగళరావునగర్ శ్రీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, శోభ దంపతులు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్**

సూర్య
www.suryaa.com
సోమవారం
31 మార్చి 2025

# ఘనంగా సామ రంగారెడ్డి పుట్టిన రోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎల్బీనగర్ నియోజకవర్గం నాయకులు సామ రంగారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, ఎస్ఆర్ఆర్ అభిమానులు సామ రంగారెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడుగా బిజెపిని పటిష్టం చేసి నిరంతరం పార్టీ కార్యకర్తలు, కాలనీల వాసులకు అందుబాటులో ఉంటు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించే సామ రంగారెడ్డి రాబోయే రోజుల్లో మరిన్న ఉన్నత పద వులు అధిరోహించాలని ఈ సందర్భంగా అభిమానులు ఆకాంక్షించారు. పుట్టిన రోజును పురస్కరించుకొని వనస్థలిపురం బిజెపి నాయకులు కొంతం బుచ్చిరెడ్డి, తడకమళ్ల విజయ్కుమార్, లక్ష్మన్ తదితరులు సామను శాలువాతో సత్కరించారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్రెడ్డికి శ్రీసీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేసిన ఆలయ ఈ.ఓ.-అర్చకులు





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతి ఏటా భద్రచలంలోని శ్రీసీతారాముల దేవాలయంలో నిర్వహించే శ్రీసీతారాముల తిరు కళ్యాణ మహోత్సవాలను రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కనివిని ఎరుగనిరీతిలో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఆదివారం భద్రచలం దేవస్థానంనుంచి ఆలయ కమిటీ ఈ.ఓ.,ఆలయ ప్రధాన అర్చకులు ఆదివారం రవీంధ్ర భారతిలో ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డినికల్సి శ్రీసీతారాముల తిరు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన రాజ పత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ఎం.పి .,ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు,దేవాదాదయ,భాషా సాంస్కృతిక శాఖ ఉన్నతాధికారులుకల్సి శ్రీసీతారాముల తిరు కళ్యాణ మహోత్సవ వేడుకల కరపత్రాన్ని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున ఈ.ఓ.,ఆలయ ప్రధాన అర్చకులు ముఖ్య అతిథులకు ఆశీర్వదించి,స్వామి వారి పప్రాదాన్ని అందజేశారు.

## రంజాన్' స్పూర్తి నిరంతరం కొనసాగాలి: హబీబుద్దీన్, ఉల్ఫత్ నగర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దైవత్వానికి ప్రతీకైన ప్రేమ, పరోపకారం,మత సామరస్యా నికి చిహ్నమైన 'రంజాన్' స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని ఉల్ఫత్ నగర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు హబీబుద్దీన్ సూచించారు. ఆది వారం పవిత్ర రంజాన్ ఈదుల్ ఫితర్ సంద ర్భంగా ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...రంజాన్ పండుగ సందర్భంగా ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలను ప్రశాంత వాతావరణంలో జరువుకోవాలని ఆయన సూచించారు. తదనంతరం ముస్లింలుఈదుల్ ఫితర్ పర్వదినాన్ని కలిసి మెలిసి ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా జరువుకోవాలన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ సాటి మానవుడు పట్ల ప్రేమ,దయ తో ఉండాలని, కష్టాలలో ఉన్న వారికి చేత నైనంత సహాయం చేయాలని సూచించా రు. ముఖ్యంగా పేదలను ఆదుకోవడంలోనే నిజమైన మానవత్వం దాగి ఉందన్నారు.

## స్ఫూర్తి నింపిన ఉగాది కవుల గానం



ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్ : 33 జిల్లాల నుండి కవులు వసంత కోకిల అంశంపై కవి సమ్మేళ్ళనంలొ కవితా గానం చేశారు.డాక్టర్.ఎన్.గోపి నాళ్ళేశ్వరం శంకరం దెంచనాల శ్రీనివాస్ నెల్లుట్ల రమాదేవి ఆశారాజు వజ్జుల శివశంకర్ యాకూబ్ జూపాక సుభద్ర అమ్మంగి వేణుగోపాల్ జూగంటి జగన్నాధం జంబో కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి సిధార్ధ పాల్గొన్నారు.వసంతం కవులకు ఇష్టమని కల్చరల్ డైరెక్టర్ మామిడి హరి క్రిష్ణ అన్నారు.కవి మాంత్రికుడు విశ్వాన్ని జయిస్తాడని ఆయన అన్నాడు.నిత్య యవ్వనాన్ని సొంతం చేసుకుంటావాడు కవేనని మామిడి పేర్కొన్నారు.కవిత్వం అనునాదం కావాలని కవిత్వాన్ని కవి వేడుక చేసుకోవాలని అన్నారు ఉగాది అంటే కవుల పండుగ అని డాక్టర్.ఎన్ గోపి అన్నారు.కవి గాంధర్వుడేనని అన్నారు.కోయిల పాటల గువ్వ అని పాటల వువ్వ అని వజ్జుల శివ కుమార్ అన్నారు.నయా వసంతం తప్పక వస్తుందని దెంచనాల అన్నారు.కానీ వచ్చిన వసంతం అడవిని మాయం చేసిందని అయన వాపోయారు.రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని జంబో పేర్కొన్నారు.ప్రతి పల్లె తోక తెగిన బల్లి అని పేర్కొన్నారు.ఋతువు వెంట ఋతువు కాలానికి రంగులు వేస్తూ సాగుతున్నదని ఆశారాజు పేర్కొన్నారు.పండుగ మన స్వప్నాలని నిజం చేయాలని అన్నారు.హంసల హింసల అందాలు వద్దని నిజమైన బతుకమ్మ అందాలు చదువుల అందాలు హింసలులేని కాలాన్ని ఇవ్వాలని మహిళలకు కాలం భరోసా ఇవ్వాలని జూపాక సుభద్ర హంసల కోరారు.నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ మన ఆస్తిత్వమే పరిమళం కావాలని అన్నారు.

## ఏప్రిల్ 10 న ఎస్.ఎఫ్.సి కాలనీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

**అడిషనల్ ఎసిపి గాదరి మనోహర్కు ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమహాత్మా జ్యోతి బా పూలే 198వ జయంతి సందర్బంగా మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10వ తేదీన బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు క్యాంప్కు ముఖ్య అతిధిగా హాజరు కావాలని కోరుతు ఆయన అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (సిసిఎస్ ) గాదరి మనోహర్ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో చేపూరి శంకర్తో పాటు గంగం రాజు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు




హాయత్ నగర్, మేజర్ న్యూస్: నేడు రంజాన్ ను పురస్కరించుకొని హాయత్నగర్ సీఐ నాగరాజు గౌడ్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ లోని హయత్ బక్షి మసీదు తో పాటు పరిసరాల్లో ఉన్న ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

## బహేతి భవన్లో జరిగిన ఉగాది పండుగ పంచాంగ శ్రవణం వేడుకల్లో పాల్గొన్న బండారు శ్రీధర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ : ఉగాది పండుగ శ్రీవిశ్వ వసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం అఫ్జల్గంజ్ రాజధానిలోని బహేతి భవన్లో శ్రీరామ నవమి ఉత్సవ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉగాది పండుగ పంచాంగ శ్రవణం కార్యక్రమంలో డా. భగవంత్రావు,మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం,నారాయణ,సంఘ సేవకులు బండారు శ్రీధర్ పాల్గొన్నారు.

## నేడు పనిచేయనున్న ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ సబ్ రిజిస్ట్రార్-డి.ఆర్. కార్యాలయాలు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃప్రభుత్వ అనుమతిలేని/అన్ ఆథొరైజ్డ్ లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలుచేసి,ప్రి-రిజిస్ట్రేషన్కింద ఎల్.ఆర్.ఎస్.-2020లో రూ.1000లు ప్రభుత్వానికి చెల్లించిన ప్లాట్ల యాజమానులకు సంబంధించిన ప్లాట్లను నూతన ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్లాట్లను రెగ్యూలరైజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి,31వ తేదివరకు చివరి గడువును ప్రకటించడంతో,ఈనెల 31వ తేదిన రంజాన్ పండుగను ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినప్పటికి,ప్లాట్ల యాజమానుల సౌకర్యార్థం సోమవారం రోజున రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకు సంబంధించిన సబ్ రిజిస్ట్రార్,డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ కార్యాలయాలన్ని తెరిచి ఉంచబడుతుందని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ తరపున జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ప్లాట్ల యాజమానులు ఎల్.ఆర్.ఎస్. రిబేట్ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని,తగిన లబ్దిని పొందాలని ఇన్స్పెక్టర్ జనరల్ ప్రత్యేకంగా జారీ చేసిన ప్రకటనలో తెలిపారు.



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం ఈస్ట్ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని మల్కాజిగిరి మసీదులో ముస్లిం లకు పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందునిచ్చారు.ఈ కార్యక్ర మానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హజరై ఉపవాస ధీక్ష చేస్తున్న ముస్లింలకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా మడుతూ...మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఉమేష్ సింగ్, సత్యమూర్తి, సత్యనారాయణ, సంపత్ రావు, హైమద్, ఫరీద్, ఎండి అలీ, సయ్యద్ మబ్బు, గఫూర్, సయ్యద్ అక్తర్, రాందాస్ సంతోష్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, రత్నభూషణ్ రావు, కిషోర్, నరసిం హారెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు



# టీడీపీలోనే అన్ని వర్గాలకు ప్రాధాన్యత : చింతల నరేష్ ముదిరాజ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఏర్పడిన పార్టీ తెలుగుదేశం అని, టీడీపీ ఆవిర్భావంతోనే బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరిగిందని తెలుగు యువత తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్ అన్నారు. సామా జిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించినది టీడీపీ మాత్రమే అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ లో ఆయన టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా నరేష్ ముదిరాజ్ తెలుగుదేశం పార్టీ నాయకులకు, రాష్ట్ర తెలుగు యువత నాయకులకు టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా మల్కాజిగిరి నియోజ కవర్గం గౌతంనగర్ డివిజన్ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు అందచేశారు. పవిత్ర రంజాన్ పురస్కరించుకుని ముస్లిం సోదరు లకు 'రంజాన్ ముబారక్' తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నాడు ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఓ సంచలనం, పార్టీ స్థాపించిన 9 నెలలోనే అధికారంలోకి రావడం మరొక సంచలనమన్నారు.ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల కు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత పెరిగింద న్నారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేశారని చెప్పా రు. ముఖ్యంగా పేద ప్రజలకు రూ 2 లకే కిలో బియ్యం అందించి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. దేశ రాజకీయలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ మే ఒక చరిత్ర అన్నారు. ఇది కేవలం అధికారం కోసం పుట్టిన పార్టీ కాదని, తెలుగు నాట అతి పెద్ద సామాజిక విప్లవానికి టీడీపీ నాందిగా నిలిచిందని తెలిపారు. తెలుగు జాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసా దిస్తే, ఆయన ఆశయాలను ప్రస్తుత టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తు న్నారని చెప్పారు. టీడీపీ హయంలో ఈ వెలుగును నారా లోకేష్ విశ్వవ్యాప్తం చేస్తూ మరింత వన్నెతెస్తున్నారని తెలిపారు. 43 ఏళ్లుగా అన్న ఎన్టీఆర్ ఆశయాలను తన భుజస్కంధాలపై మోస్తూ చంద్రబాబు నాయు డు టీడీపీని మరింత అభివృఎద్ధి చేస్తున్నార న్నారు. వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా మహిళలకు, యువతకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీయే అన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయాల సాధన కోసం యువనేత నారా లోకేశ్ బాబు మార్గదర్శకత్వంలో నడుస్తూ తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పూర్వవైభవా నికి అంకిత భావంతో పని చేస్తానని నరేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

# శ్రీరామసుధానగర్‌లో చలివేంద్రం ప్రారంభం






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రీరామసుధానగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సుధానగర్ కాలనీ వాసుల ఆలోచన ఎంతో బాగుందన్నారు. మండుతు న్న ఎండలతో ముందుగానే విచ్చేసిన వేసవి కాలంలో పెరిగిన నీటిఎద్దడితో పాదచారులు, వాహన దారులకు దాహర్తి తీర్చడానికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందన్నా రు. అదే విధంగా ఉగాది పండుగ రోజున ఈ చలివేంద్రం ప్రారంభోత్సవం చేసుకోవటం నిజంగా మంచి పరిణామమని ఈ సందర్భం గా నిర్వాహకులను ఆమె అభినందించారు. కాలనీ వాసులకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందు బంధువులందరికీ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తెలుగు వారి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అస లైన నూతన సంవత్సరం అంటే ఉగాది అని, ఇంగ్లీషు కాలమానం ప్రకారం జనవరి ఫస్ట్ రోజున తీసుకునే నిర్ణ యాలు ప్రతి ఒక్కరూ ఉగాది రోజు తీసుకో వాలని ఆమె సూచిం చారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అప్పారావు,కిరణ్ యాదవ్, మల్లేష్ యాదవ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# విజయగణపతి ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

## –ఉగాది,రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంపతులు జవహర్ నగర్ లోని విజయ గణపతి ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజకు హజ రైన కార్పొరేటర్ దంపతులను ఆలయ కమిటి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ దేవాలయ కమిటీ సభ్యులకు, మౌ లాలి డివిజన్ ప్రజల కు ఉగాది, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్ష లు తెలిపారు.



# నవజీవన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- నవజీవన్ నగర్ కాలనీ అభివృఎద్ధికి కృఎషి చేస్తా
- అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కె రాజు పటేల్



బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కె రాజు పటేల్ ఎన్నికయ్యారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా వారు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవజీవన్ నగర్ కాలనీ అభివృఎద్ధి కృఎషి చేస్తామన్నారు. అదేవిధంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృఎషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్, కృఎష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ విశ్వనాథన్ , కోశాధికారి దయానంద్, వైస్ ప్రెసిడెంట్, సురేష్ సింఘానియా, రవీందర్, అడ్వైజర్ సురేందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేల్కొటి పార్కులో ఉగాది సంబరాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విశ్వ వసునామ సంవత్సర ఉగాది వేడుకలను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక మేల్కొటి పార్కులో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించి ఉగాది పచ్చడని పంపిణీ చేశారు. పెద్దలను సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు మాట్లాడుతూ.. వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సిరి సంపదలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూర దృఎష్టితో రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. పేదల ప్రభుత్వంలో ప్రజలందరికీ మంచి జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మరోమారు డివిజన్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, మిత్రులు, శ్రేయోభిలాషులు , వివిధ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు దోహదం

## – ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సాయినగర్, గౌతం నగర్ చౌరస్తాలలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్ రెడ్డి మాట్లాడుతూ..రోజు రోజుకు అధిక మవుతున్న ఎండలకు దాహర్తి పెరుగుతుం దని, దీంతో ప్రయాణికులు నానా ఇబ్బంది లు పడుతుంటారన్నారు. ఈ వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తగా గౌతంనగర్ డివిజన్ లో పలు చలివేంద్రాలు ఏర్పాటు చేసిన కార్పొరేటర్ సునీత రాముయాదవ్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నేత మేకల రాముయాదవ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది వేడుకలు..



శ్రీవిశ్వావసునామ ఉగాది వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. తెలంగాణప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ,దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ,సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు అతిథులుగా హాజరయ్యారు. వేదాశీర్వచనం, భద్రాచలం శ్రీసీతారాములు వారి కళ్యాణం ఆహ్వానం పత్రాన్ని అందించారు. పంచాంగం ఆవిష్కరణ, పంచాంగ పఠనం కార్యక్రమాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. వేదపండితులకు, అర్చకులకు, ఆధ్యాత్మికవేత్తలకు సత్కారం జరిగింది. వసంతగీతం సంగీత విభావరి జరిగింది.

**–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# ఉగాది కవితల పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం భక్త సమాజం, సంస్కార భారతి, వైదేహినగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా నిర్వహించిన ఉగాది కవితల పోటీ కార్యక్రమంలో పెల్లూరి సత్యనారాయణ, సిహెచ్. మంగపతిరావు, పి.వి.ఎల్ నారాయణరావు, న్యాయ నిర్ణేతగా అన్నంరాజు ప్రభాకర్, విజేతలకు ఆర్థిక సహాయం అందించినటువంటి గోపరాజు సంగమేశ్వరరావులు పాల్గొనగా న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన అన్నంరాజు ప్రభాకర్ కంభంపాటి శేషాచలపతి నిర్ణయించిన ప్రకారం ఈ క్రింది నగదు బహుమతులు ప్రకటించారు. తృతీయ బహుమతి గురు రాజు రాసినటువంటి కుటుంబ వ్యవస్థకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గురు రాజుకు 5వందల రూపాయల నగదు బహుమతి, శాలువా, సర్టిపికెట్‌లు కార్యక్రమానికి విచ్చేసిన అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ద్వితీయ బహుమతిని ఎంన రమ్య స్వదేశీ జీవన విధానాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ వ్యవస్థ పట్ల అవగాహన అనే అంశంపై ఇవ్వడం జరిగింది. విజేత కార్యక్రమానికి హాజరుకానందున ఆమె బహుమతి ని ఆమె పంపే అడ్రస్‌కు పంపిస్థామని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి డాక్టర్ కె. సాంబమూర్తి పర్యావరణ పరిరక్షణ అనే కవితకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి రూపాయలు 15 వందల నగదు బహుమతి, సర్టిఫికెట్, శాలువాతో పెద్దల సమక్షంలో సత్కరించినట్లు తెలిపారు. కవితల పోటీలో పాల్గొన్న మిగతా వారికి సభకు వచ్చిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. పార్టిసిఫేషన్ సర్టిఫికెట్లు మరి రాని వారికి వారి యొక్క చిరునామాలు తెలిపినట్లైతే లేదా వారు వచ్చి కలెక్ట్ చేసుకున్నట్లయితే వారికి అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవితలు పంపి కార్యక్రమం దిగ్విజయం చేసిన కవులకు, విచ్చేసిన పెద్దలకు వనస్థలిపురం భక్త సమాజం తరుపున ధన్యవాదాలు, శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు.

## రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ డా. గుమ్మడి వి. వెన్నెలకు ఆహ్వాన పత్రాన్ని అందజేసిన మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా మండలి ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం ఆరు గంటలకు మెహిదీపట్నం హుమాయున్‌నగర్‌లోని అంబేద్కర్ భవన్ కమ్యూనిటీహాల్‌లో ప్రత్యేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా మండలి సలహాదారులు ఏర్మాల శివరాజ్,అధ్యక్షురాలు ఏర్మాల జమునలు తెలిపారు. ఈ మేరకు మహిళా మండలి ప్రతినిధులుకల్సి ప్రత్యేకంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ డా. గుమ్మడి వి. వెన్నెలనుకల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా టి.ఎస్.ఆర్టీసి హైదరాబాద్ సిటీ ఆపరేషన్స్ రీజినల్ మేనేజర్ ఎన్. సుచరిత,ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సోసైటీ అధ్యక్షులు జి. మురళీధర్‌రావు,తెలంగాణ రాష్ట్ర కొ-ఆపరేటివ్ ఆపెక్స్ బ్యాంక్ మేనేజర్ మౌనిక,బల్దియా నాంపల్లి సర్కిల్ సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ ప్రాజెక్టు ఆఫీసర్ బి. శ్రీనివాస్,హుమాయున్‌నగర్ ఎస్.కె.ఎస్.ఎస్.ఎస్. అధ్యక్షులు ఎస్. సత్యనారాయణ,కార్యదర్శి ఎం. సురేష్,బల్దియా నాంపల్లి సర్కిల్ కమ్యూనిటీ సర్వీస్ ఆఫీసర్ బి. ఆశోక్ తదితరులు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,రాత్రి డిన్నర్‌కూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# ఈద్గాలో రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : రంజాన్ పర్వదినం సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్ కాలనీలో ఉన్న ఈద్గా లో జరుగుతున్న ఏర్పాట్లను సీనియర్ నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసంను పురస్కరించుకుని ఈద్గాల వద్ద, మసీదు ల వద్ద అన్ని రకాల ఏర్పాటు చేశామని ఎటువంటి లోటు రాకుండా అన్ని సౌకర్యాలు , మౌళికవసతులు కల్పించాలని, ప్రార్థనలు చేసుకోవడానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, ఖాసీం, అక్కారావు, బ్యాఎందారావు, సత్యం గుప్తా, సయ్యద్ రిజ్వాన్, కాజా, మియన్ పటేల్, బాబూమియా , ఉమ , రాములు, కార్యకర్తలు, ముస్లింలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఉగాది శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మియపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు ప్రసాద్ , శ్రీకాంత్ రెడ్డి, శ్రీ సత్యనారాయణ రెడ్డి లు ఆదివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సోమవారం రంజాన్ పర్వదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజ కవర్గం ఎమ్మెల్యే మాధవరం కృూఎష్ణారావు ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శుభాకా ంక్షలు తెలిపారు.. నెలరోజుల పాటు కటిక ఉపవాస దీక్షలు ఉండి రంజాన్ పర్వదినాన అల్లాను ప్రార్థిస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం నిర్వహి ంచుకుం టారని.. అల్లా దయతో అందరూ సుఖసం తోషాలతో ఆయు రారో గ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు...

# ఘనంగా ఉగాది వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్ బీ నగర్ నియోజక వర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలుగు లోగిళ్ళలో ప్రజలు మామిడి తోరణాలతో ఇండ్లను అలంకరించుకున్నారు. షడచుల సమ్మేళనం, భక్షాలు తయారు చేసుకుని ఆరగించారు. పలుచోట్ల ఆలయాల్లో పండితులు పంచాంగాన్ని వినిపించారు. ఈ సందర్భంగా హాయ్ డివిజన్లలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ధార్మిక చింతన, దాతృత్వం, కలయికే రంజాన్

### మల్కాజిగిరి ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు : సయ్యద్ ఖలీల్, బుద్ధి నర్సింగ్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ధార్మిక చింతన,దాతృాఎత్వం కలయికే రంజాన్ మాసం విశిష్టత అని తెలంగాణ ఉద్యమకారుడు సయ్యద్ ఖలీల్, బీఆర్ఎస్ మౌలాలి డివి జన్ ఉపాధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ పండుగలను పురస్కరించుకుని హిందూ, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..వసంత ఆగమనా నికి, కొత్త సంవత్సరం ఆరంభానికి చిహ్నమైన 'ఉగాది' పండుగ మన తెలుగు వారందరికి ప్రీతిపాత్రమైన పండుగ అన్నారు. ప్రజలు అందరి జీవితాలు ఆయు:ఆరోగ్యాలతో ఎల్లవేళలా సంతోషం గా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ తెలుగు ప్రజలకు, మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలకు, ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి కి , పార్టీ నాయకులు, కార్యకర్తలకు విశ్వవసు నామ సంవత్సర 'ఉగాది' శుభాకాంక్షలు తెలి పారు. సాటి మానవులకు సేవ వంటి సత్కా ర్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరింప చేసి న రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీ మణులందరూ సంతోషంగా జరుపుకోవాల ని, అల్లా దీవెనలతో ప్రజలు అందరికీ సకల శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు.